
రాత్రంతా అతను తనను కుమ్మిన తీరు చూస్తే, ఆ మనిషి మీద అసహ్యం పుట్టుకొచ్చింది వల్లికి. ఎలా ఈ మనిషితో జీవితాంతం కాపురం చెయ్యడం అని భయం కూడా వేసింది. మగవాళ్ళు ఆడవాళ్ళని అందమైన శరీరాలుగా తప్ప మరొకలా చూడరు గాక చూడరని నిర్ధారణయిపోయింది. పెళ్ళయి పదేళ్ళయినా మనిషికి అంత పిచ్చికామం ఏమిటో బోధపడలేదు.




# శరీరం

— డా॥ మానేపల్లి

పుష్పవల్లిది గుంటూరు. ఇంటర్మీడియెట్ పాసయింది. డిగ్రీలో కొన్ని సబ్జెక్టులు తప్పిందని - చదువు మాన్పించేసి, పెళ్ళి చేసేశారు. కేవలం పుష్పవల్లి సౌందర్యాన్ని చూసే, కట్నం తక్కువైనా పెళ్ళి చేసుకున్నాడు మోహనరావు.

అయిదున్నరడుగుల ఎత్తు, బంగారు ఛాయ, ఆకర్షణీయమైన సౌష్ఠవమైన శరీరం. కింద పెదవి పక్క గడ్డం మీద తేనె రంగులో చిన్నపుట్టుమచ్చ. పిరుదులు దాటే చక్కని జుట్టు. పెళ్ళిచూపుల్లోనే వల్లిని చూసి మతిపోయింది మోహనరావుకి. వెంటనే ఒప్పేసుకున్నాడు.

మొదటి రాత్రే వల్లిలోని ప్రతిభాగం చూస్తూ వర్ణించడం ప్రారంభించాడు. ఆ రింగులు తిరిగిన ముంగురులు... అంటూ మొదలుపెట్టి, ప్రాచీన ప్రబంధ కవిలా ఒక్క సెంటీమీటరు కూడా వదలకుండా వర్ణించి, ముద్దుల మీద ముద్దులు పెట్టుకుంటూ వెర్రి తమకంతో కమ్ముకున్నాడు. ఏమిటో ఈ మనిషి - అనుకుంది అనాడే.

తన క్లాస్‌మేట్ మోహిని అందంగా ఉండదు. పొట్టి, నలుపు, పిలక జుట్టు. కళ్ళకి షార్ట్‌సైట్ అద్దాలు. కుడికాలు మడమ కొంచెం వంకర. నట్టుతూ నడుస్తుంది. మోహినీ, వల్లీ ఒకే బెంచీమీద కూచునేవారు. తాను అందంగా లేనందుకు ఎంత బాధపడేదో! స్టూడెంట్లలో కేవలం వల్లికోసమే వచ్చేవాళ్ళు ఎక్కువమందే ఉండేవాళ్ళు. వాళ్ళు తనని తినేసేట్టు చూస్తుంటే, కంపరం కలిగేది. ఏ పాలకోవానో జిలేబీనో, లడ్డూనో నోరూరుతూ చూసినట్టు చూసేవాళ్లు. రెప్పవేసేవారు కాదు. పక్కనే ఉన్న మోహినిని పట్టించుకునేవారు కారు. తను ఒక రుచికరమైన తినే వస్తువుతో సమానం - అని అప్పట్లోనే అనిపించింది వల్లికి.

ఎప్పుడు పక్కమీద కొస్తుందా ఆకలితీరా అనుభవిద్దామా అనే చూస్తున్నట్టు కనిపించేవి మోహనరావు చూపులు వల్లికి. ఇంట్లోకి రాని ఆ మూడురోజులూ గిలగిలలాడిపోతాడు. ఉమ్మడిలో ఉన్నప్పుడు దూరంగానే ఉండేది. ఉద్యోగం వచ్చి విడిగా వుండటం ప్రారంభించాక ఇంట్లోకి వచ్చేస్తుంది. ఇప్పుడు - ఆ రోజుల్లో కూడా ఆ ఒక్కపని తప్ప మిగతా అన్నీ మామూలే. వేరుగా ఓ మూల కూచుందాం అంటే అది మరీ ఘోరం. కూచుంటే ఇంతెడు చాకిరీ చేసిపెట్టే దిక్కేదీ? మళ్ళీ కాఫీ పెట్టుకోవడం కూడా రాదు మనిషికి. ఎటు చూసినా బాధే.

ముందుగా కొడుకు పుట్టాడు. వాడికి ఆరునెలలు నిండకుండానే మళ్ళీ నెల తప్పింది. పుట్టింటికి వెళ్ళి, కాన్పు తరువాత ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకుని సుమారు రెండు నెలలు అక్కడే ఉండిపోయింది. ఆ రెండునెలల్లోనూ పెద్ద ప్రేమ కారిపోతున్నట్టు రెండుసార్లు వచ్చి వెళ్ళాడు. పుట్టింట్లో వుంది కనక కుదరలేదు గాని, లేకపోతే పక్కమీదికి వాలేవాడే.

'మోడర్న్ మెడిసిన్ బాగా ఎడ్వాన్సయింది. నీవన్నీ పాతకాలం మాటలు. చక్కగా ఖరీదయిన మందులు వాడుతూ, ప్రికాషన్స్ తీసుకుంటూ - లైఫ్ ఎన్‌జాయ్ చెయ్యొచ్చు' అని మొదలుపెట్టాడొక రోజు.

తను పడనిచ్చింది కాదు.

'పుట్టింట్లో వున్నావు కదా - నీకు స్థానబలం ఎక్కువ - నా మాట వినవు' అని విసుక్కుంటూ వెళ్ళిపోయాడు.

చవగ్గా ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో వచ్చిందని కొత్తగా తయారవుతున్న అపార్ట్‌మెంట్స్‌లో ఒక ఫ్లాట్ కొనుక్కున్నారు. కాని అది ఆఫీసుకు చాలా దూరం. రెండు సిటీబస్సులు మారాలి. కనుక హాట్‌పాక్ పట్టుకుని తొమ్మిదికే బయల్దేరతాడు. వచ్చేసరికి ఆరవుతుంది.

లోకం దృష్టిలో చూస్తే మోహనరావు చాలా మంచివాడు. సిగరెట్లు తాగడు. వక్కపొడి కూడా వేసుకోడు. పేకాట ఆడడు. మందుపార్టీలకి ఎప్పుడో చాలా అరుదు. డబ్బు దుబారా చెయ్యడు. వల్లిని కూడా ఒక్కపైసా ముట్టుకోనివ్వడు. సినీమాలకీ షికార్లకీ అంతగా తిరగడు.

ఎంతసేపూ రుచికరమైన భోజనం, భార్య. సుఖనిద్ర. ఇంతే.

ఉదయం ఏడు గంటలకు ముందులేచే అలవాటు లేదు. 'అదొక్కటే నా ప్రాణానికి తెరిపి' అనుకుంటుంది వల్లి. చీకట్నే లేచి కాసేపు పోర్టికోలో ఉదయ సౌరభం అనుభవిస్తూ కాఫీ తాగుతూ పేపరు తిరగేస్తుంది. ఒకోరోజు పై అంతస్తు మీదికి వెళ్ళి అటు ఇటూ నడుస్తూ - అందమైన ప్రకృతినీ, ఉదయకాంతినీ మైమరిచి చూస్తుంది.

మేనెల. ఉక్కబోస్తోంది. రాత్రి పన్నెండు కావస్తోంది. అలిసిపోయి, అప్పుడే పడుకున్నాడు మోహనరావు. కాస్త జరిగి అటు పక్కకి తిరిగి పడుకుంది వల్లి. కరెంటు పోయింది. గాలి ఆడటం లేదని జాకెట్టు గుండీలు తీసేసింది. కరెంటు త్వరలోనే వచ్చింది. నిద్ర పట్టేసింది.

తెల్లవారుజామున నాలుగయి ఉంటుంది. మెలుకువొచ్చేసింది. ఊరికే ఆటలాడుతున్నాడు. జాకెట్టు గుండెలు తీసేసింది కదూ ఉక్కపోస్తోందని! ఆ రెండింటితో ఆట! చంటిపిల్లాడిలాగ. చంటి పిల్లాడన్నా నయమే. పాలు తాగడం పూర్తయితే వదిలేస్తాడు. ఈ వ్యవహారం అలాక్కాదు కదా.

చిరాకు - అసహ్యం - కోపం.

ఆ బాధపడలేక లేచిపోయింది పక్కమీంచి.

కాసేపు గునిసి మళ్ళీ గురక ప్రారంభించాడు. వల్లికి కళ్ళు మండిపోతున్నాయి, నిద్ర సరిగాలేక. కుర్చీలోనే కాసేపు కునికి - లేచి పనులు ప్రారంభించింది.

నువ్వు నడుస్తుంటే వెనక నుంచి ఆ షేపులు ఎంతో బావుంటాయంటాడు.

తలంటి పోసుకుంటే ఏమి కేశసంపద అని జుట్టుతో ఆడుకుంటాడు.

వంట చేస్తుంటే - వెనక నుంచి మెడ వొంపులో చెవికింద ముద్దులు పెట్టుకుంటాడు.

ఒకసారి అలాచేస్తే, చెయ్యి కాలింది. గరిటతో నెత్తిమీద ఒక్కటి పెట్టాలనిపించింది.

స్నానంచేసి రాగానే - అబ్బా ఎంత తాజాగా వున్నావు ఏదీ ఒక్క ముద్దు - అంటాడు.

అంత మదపిచ్చి ఏమిటి మగాళ్ళకి? తన మొగుడేనా లేక అందరూ అంతేనా? ఈ మధ్య పొత్తికడుపులో నొప్పి ప్రారంభమయింది. మెన్సెస్‌కి ముందు మూడురోజులూ చాలా బాధగా ఉంటుంది. అందువల్ల తనకే బాధ గనక లేడీ డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళాడు. మందులు వాడుతున్నారు.

కొత్తగా హీరోహోండా బండి కొన్నాడు. లోన్ శాంక్షనయిందట. ఇప్పుడు ఆలస్యంగా తొమ్మిదిన్నరకి బయలుదేరుతున్నాడు. సాయంత్రం అయిదున్నరా - అయిదూ నలభైకల్లా ఇంటి దగ్గరుంటున్నాడు.

అతని తత్వం ఎంత ఆలోచించినా అర్థం కావటంలేదు.

వొద్దు - వొద్దు నాకు నొప్పిగా ఉంది. ప్లీజ్ వొదలండి. మీకు దణ్ణం పెడతాను - ప్లీజ్ - ఒకసారి అయ్యిందిగా - ఇక చాలు పడుకోండి' అని ఎంత బ్రతిమాలినా వదలడు.

> రెండు పుస్తకాలు కొనుక్కుంటే ఎందుకూ అని రీజనింగ్ తీసిన మీరు ఎన్నడైనా నా వ్యక్తిత్వాన్ని గౌరవించారా? కనీసం గుర్తించారా? ఆఖరికి వంటలు కూడా అన్నీ మీకు నచ్చినట్టే వండాలి. మీకు నచ్చిన చీరలే కట్టుకోవాలి. నాకూ ఇష్టాయిష్టాలుంటాయని గుర్తించారా? ఎంతసేపూ మనిషి కనిపిస్తే చాలు సెక్స్ - సెక్స్ - ఇంకా కీలక సమస్యలు జీవితంలో రానేలేదు. పిల్లలు చిన్నవాళ్ళు. రేపు వస్తే మీరు నా మాట వింటారా? ఇదుగోండి స్పష్టంగా చెబుతున్నాను. మీ వైఖరిలో మార్పు రాకపోతే, నేను నిజంగానే విడాకులు తీసుకుంటాను.

'ఒక్కసారేనా?' అని గారం చేస్తాడు.

తనకి వళ్ళు మండిపోతుంది, ఆ గారం చూస్తుంటే.

ఎలా ఈ మనిషితో వేగడం? పెళ్ళయిన కొత్తలో సినీమాల్లో హీరోయిన్లని చూసి నువ్వూ అలా బొడ్డు కిందికి చీర కట్టుకో - లోనెక్ జాకెట్ వేసుకో- బ్రాతోనూ డ్రాయర్‌తోనూ నిన్ను చూడాలని ఉంది - షర్టూ పేంటూ వేసుకో - అని చంపేవాడు.

మరీ బలవంతపెడితే ఒకసారి షర్టూ, పాంటూ వేసుకుంది. సూపర్బ్ - అని దగ్గరికి లాక్కున్నాడు. చీరతో కుదిరినంత సులభంగా పాంటుతో కుదరలేదు. ఛీఛీ - సంసార స్త్రీలకి చీరలే అందం - అన్నాడు. ఆడవాళ్ళ చీర కట్టు వెనక గల రహస్యం - మగబుద్ధి అప్పుడు తెలిసింది. ఇలా లాగితే వచ్చేస్తుంది చీర. పాంటూ, షర్టూ అలా కాదుగా-

ఈ మధ్య ఆడపిల్లలు పంజాబీ డ్రెస్సు వేసుకుంటుంటే చిరాకు పడిపోతున్నాడు మోహనరావు. 'పయిట గాలికి ఎగిరినపుడు గుండె పొంగులు కనపడవుగా, సన్నని లేతనడుం, బొడ్డూ కనిపించవుగా - అదేగా మీ బాధ' అని మొహం మీద కొట్టినట్టు మాట్లాడింది.

★ ★ ★

తల్లికి సీరియస్‌గా ఉందని దొంగ టెలిగ్రాం తెప్పించుకొని - హఠాత్తుగా పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వచ్చేసింది.

మర్నాడు పరిగెత్తుకొస్తాడని ముందుగానే ఊహించి, అత్తగారు తల దువ్వుకోకుండా మాసిన చీర కట్టుకుని, తలకి ఇంత పట్టు పెట్టుకొని, మంచం మీద పడుకుంది. మనిషి రావడం గేటు దగ్గర్నించే చూసి - మూలగడం ప్రారంభించింది.

'ఎంత సీరియస్ చేసింది నాయనా - అమ్మా - చచ్చిపోతాను గావుననుకున్నాను. ఇదిగో - పొద్దున్నే ఆస్పత్రి నించి వచ్చాను. అదేం దిక్కుమాలిన రోగమో - అమ్మా - ఎన్ని మందులు వాడినా...' అని మొదలుపెట్టింది.

వెంటనే అందుకుని మామగారు కూడా 'కాస్త నిమ్మళించేవరకూ వల్లి ఇక్కడే ఉంటుంది. తగ్గగానే పంపించేస్తాను. ఏమీ అనుకోకు బాబూ' అన్నాడు.

'తగ్గగానే అంటే ఎన్నాళ్ళకి తగ్గుతుంది? నెల్లాళ్ళ వరకూ తగ్గకపోతే అంతవరకూ పంపరా?' అని అడుగుదామనుకున్నాడు మోహనరావు.

'ఎన్నాళ్ళలో పంపిస్తారూ?' అన్నాడు అదొకలా మొహం పెట్టి.

'ఎప్పుడు తగ్గుతుందో నాకు మాత్రం ఏం తెలుసు? తగ్గాలనే కదూ కోరుకుంటాను నేను కూడానూ' అన్నది అత్తగారు, తలపట్టుకుని.

'సరే - త్వరగా పంపించెయ్యండి' అంటూ తలవంచుకుని, చుట్టూ చేరిన పిల్లల్నయినా ఎత్తుకోకుండా వెళ్ళిపోయాడు.

నాలుగురోజులనుకున్నది, పదిరోజు లుండిపోయింది. ఇక బాగుండదని పదకొండో రోజు బయలుదేరింది.

ఈ పదిరోజులూ హోటల్లో తిన్నాడు. రోజుకో సినీమా చూశాడు. ఇన్నాళ్ళూ కాగిపోయి ఉన్నాడేమో ఆ రాత్రి వల్లిని పట్టుకుని పీక్కుతినేశాడు. నీరసం వచ్చేసింది వల్లికి.

సాయంత్రం నాలుగ్గంటలప్పుడు పక్క ఫ్లాట్‌లోకి వెళ్ళింది. పక్కింటి నిర్మల స్నేహితురాలు జయ వచ్చింది. జయ ఫెమినిస్టు. రాబోయే మార్చి 8, మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమానికి విరాళాలు వసూలు చెయ్యడానికి 'మహిళా మార్గం' పత్రిక చందాలు వసూలు చెయ్యడానికి వచ్చింది.

వల్లి జయ నోటంట స్త్రీల సమస్యల గురించి విని, మెల్లిగా ధైర్యం చేసి సిగ్గుపడుతూ జంకుతూ తన సమస్య చెప్పింది.

జయ - స్త్రీ శరీర రాజకీయాల గురించి చెప్పింది. స్త్రీ సౌందర్యం ఇనుమడింపజేసే వంకతో ఎన్నికోట్ల వ్యాపారం జరుగుతుందో చెప్పింది. ఎంత సౌందర్యంగా వుంటే స్త్రీని అంత చక్కగా అనుభవించవచ్చును గనుక, ఈ సౌందర్య సాధనాల పరిశ్రమ ఇంత పెద్దఎత్తున అభివృద్ధి పొందుతున్నదని చెప్పింది. స్త్రీ శరీరంపై పురుషాధిపత్యానికీ, దోపిడీకీ ఇవన్నీ సాధనాలని చెప్పింది. కొన్ని నిషేధించిన మందుల్నీ, పద్ధతులపై స్త్రీలపై ఎలా ప్రయోగిస్తున్నారో చెప్పింది.

ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య ఇష్టానికి పరాకాష్ట శృంగారం. కాని అదొక పిచ్చిగా వెర్రిగా జరగడం, పైగా స్త్రీకి ఇష్టం లేకుండా జరగడం చాలా బాధాకరం. దాన్ని తప్పక అడ్డుకోవాలి - అని కూడా చెప్పింది.

గర్భధారణ, పిల్లల పెంపకం, కుటుంబ నియంత్రణ, ఆర్థిక భద్రత, విడాకులు, విద్యాలయాల్లో ఉద్యోగాల్లో స్త్రీలకు రిజర్వేషన్లు, రాజకీయాల్లో స్త్రీలు, స్త్రీలను అణస్తున్న వివిధ మతాలూ... ఇలా చాలాచాలా సంగతులు చెప్పింది. స్త్రీ శారీరకంగా ఈ విధంగా రూపొందడానికి కూడా పురుషుల కోరికలు, అభిరుచులేనని కూడా వివరంగా చెప్పింది. ఒక కొత్త ప్రపంచంలో అడుగుపెట్టినట్టనిపించింది వల్లికి. తనకివేం తెలీవు. తెలియనిస్తే కదా-

'మహిళా మార్గం' పాత సంచికలు తీసుకుని, ఒక సంవత్సర చందా కట్టింది. రెండు కథల పుస్తకాలు కూడా తీసుకుని డబ్బులిచ్చేసి గబగబా తన ఫ్లాట్‌లోకి వచ్చేసింది. మోహనరావు వచ్చేవేళ. ఇంట్లో కనపడకపోతే చిందులేస్తాడు. మళ్ళీ నవ్వుకుంది. ఆ మాత్రం పక్కవాటాలోకి వెళ్ళాలని చెప్పలేనిది, మొగుణ్ణి ఎలా అదుపులో పెట్టుకోగలుగుతుంది? గట్టిగా సమాధానం చెప్పడం నేర్చుకోవాలి - అనుకుంది.

వచ్చాడు. వస్తూనే 'అలా సరదాగా సినీమాకెళదామా?' అన్నాడు.

'ఇంకా వంట కాలేదు. త్వరగా వంట చెయ్యాలి. పిల్లలు ఆకలికి ఏడవరూ?'

'ఇంకా వంట చెయ్యలేదా? పోన్లే... ఎంతసేపూ... పోనీ అట్నించి వచ్చి వండుకోవచ్చు. దారిలో టిఫిన్ చేద్దాం.'

'వద్దండీ - నాకు తలనెప్పిగా ఉంది. మరోసారి ఎప్పుడైనా వెళ్దాం'

'నువ్వెప్పుడూ ఇంతే - నా ఉత్సాహం అంతా పాడుచేశావు. ఇంకా నయం. టిక్కెట్లు తెచ్చేశాను కాదు'

కాఫీ తాగి స్నానంచేసి బట్టలు మార్చుకుని కూచున్నాడు. సినీమా పత్రికలు తిరగేస్తూ ఆ పక్కనే వున్న మహిళా మార్గం పత్రికలూ, కథల పుస్తకాలూ చూశాడు.

'ఇవెక్కడవీ?'

'కొన్నాను'

'డబ్బులు?'

'నేను పొదుపుచేసి దాచుకున్న డబ్బులు పెట్టి కొన్నాను'

'నువ్వు పొదుపు చేసినా అవి నా డబ్బులే కదా - నువ్వేమన్నా సంపాదిస్తున్నావా?'

'మరో ఖర్చులేవో తగ్గించి నేను సరిపెట్టుకుంటాన్లెండి. ఎందుకా మాటలన్నీ?'

(మిగతా 14వ పేజీలో...)

## [illegible]

### ఫ్యాషన్‌గా మారింది

మార్చి 15, ఆంధ్రభూమి ఆదివారం అనుబంధంలో ముఖచిత్ర కథనం 'ప్రజలు కోరుకున్న ప్రధాని' కథ నామకరణంలో పూర్తి సార్థకత ఉంది. కాని దాని విశ్లేషణలో, ప్రజా మన్నన అందుకున్న కాబోయే ప్రధానిగా వాజ్‌పేయిగారిని వర్ణించడంలో ఎంత నిజాన్ని చూపించగలిగారో, బిజెపిలోని ఇతర నేతలను కఠోరవాదులుగా వర్ణించి అంత తప్పు చేశారు. ఈ మధ్య మీడియాలో బిజెపిని రెండు వర్గాలుగా వర్ణించే అలవాటు ఫ్యాషన్‌గా మారింది. అయినా కూడా ఇంత వరకు మీడియా అనుకున్నట్లుగా ఆ పార్టీలో చీలిక రాకపోవడం అటుంచి, విభేదాలు కూడా బయటపడలేదు. సమిష్టి నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్న బిజెపిలో కఠోరవాదులని, మెతకవాదులని మీడియా ఎంత ప్రచారం చేసినా వారంతా జాతీయవాదులుగానే నిలవడం బిజెపి నేతల సచ్ఛీలతకు నిదర్శనం. వాజ్‌పేయి, అద్వానీల భావాలు ఒక్కటే. వారి భావవ్యక్తీకరణలో తేడా ఉంది గాని, భావాలలో తేడా లేదు. అంత మాత్రాన ఒకరు ఉదారవాదిగా, ఒకరు కఠోరవాదిగా మీడియాలో ప్రచారం జరిగినా, వారు జాతీయవాదులుగా నిలువడమే గోబెల్స్ ప్రచారానికి సమాధానం.

-కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి (గొరాయపల్లి)

### కవర్‌స్టోరీ

'ప్రజలు కోరుకున్న ప్రధాని' వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని, కార్యదక్షతను, పట్టుదల గురించి చక్కగా వర్ణించారు. ఎంత రాసినా ఆ మహనీయుని గురించి తక్కువే ననిపిస్తుంది. పాప్‌కార్నర్ వారం వారం నవ్వుల సందడిగా ఉంటోంది. కార్టూన్‌లు ఈ మధ్యకాలంలో ప్రచురించడం లేదు. అవి కూడా అందిస్తే బాగుంటుంది. వారంవారం అనుబంధం ఎన్నోకొత్త విషయాలతో పాఠకులను ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది.

-శ్రీమతి పి. పద్మావతి (రాయపల్లి)




### పాప్‌కార్నర్

ఆదివారం అనుబంధంలో అందిస్తున్న ప్రతి శీర్షిక ఎంతో బాగుంటోంది. ఎన్నో తెలియని విషయాల్ని తెలుసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు కవర్‌స్టోరీల ద్వారా జాతీయ, అంతర్జాతీయ విశేషాల్ని తెలియజేస్తున్నందుకు ధన్యవాదాలు. పాప్‌కార్నర్ మా ఇంటిల్లిపాదినీ ఎంతగానో ఆకట్టుకుంటోంది. అయితే వంద రూపాయల బహుమతి పొందిన జోక్స్ ఏ మాత్రం బాగుండటంలేదు. అలాంటి వాటికి బహుమతి ఇవ్వకండి.

-బళ్ళ వెంకటేశ్వరరావు (ఏలూరు)

### ఈ తరం అభిరుచులు మారుతున్నాయా?

# తర్జన భర్జన



### బలవంతంగా రుద్దుతున్నారు

నేటి పోటీ యుగంలో పిల్లల చేత ఏవేవో వ్యాపకాలు చేయించాలని పెద్దల ఆరాటం. ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం కావచ్చు, మరో ప్రభావంవల్ల కావచ్చు. విన్న, చదివిన లేక ప్రత్యక్షంగా చూసిన అబ్బాయినో, అమ్మాయినో ఆదర్శంగా తీసుకొని, తమ పిల్లలకి కూడా వాళ్ళకు ఇష్టమున్నా లేకున్నా గొప్పకోసం ప్రాథమిక విద్యార్థి దశలోనే కొన్ని అభిరుచులను వాళ్ళ నెత్తిమీద బలవంతంగా రుద్దుతున్నారు తల్లిదండ్రులు. ఉదాహరణకు కంప్యూటర్ కోర్సుల్లో చేర్పించడం, నాట్యం, సంగీతం చెప్పించడం, క్రీడల్లో శిక్షణ ఇప్పించడం వంటివి. అసలే పాఠ్యాంశాలు బోధపడక అవస్థపడే పిల్లలకు ఇలాంటి అభిరుచులు 'అరుచి'గా మారే ప్రమాదముంది. పిల్లలకు దేనిపట్ల ఆసక్తి ఉందో అది గమనించి ఆ రంగంలో వాళ్ళని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు. అంతేగానీ ఎవరితోనో పోల్చుకొని కాదు. టీవీ ప్రభావానికి లోనై ఒకనాడు మన వ్యాపకాలు మట్టిగరిచి పోతున్నాయి. పుస్తకపఠనం చాలా వరకు తగ్గిపోయింది. కావల్సిన న్యూస్ ఇంటర్‌నెట్‌లో చదివే అవకాశం వుంటే పేపర్ చదివే శ్రమ ఎందుకు?

-ఎం.సి. ఆంజనేయులు (హైదరాబాద్)

### అభిరుచులు కాలానుగుణంగా మారుతున్నాయి



సాంస్కృతిక, సామాజిక, వివాహ వ్యవస్థల్లో మార్పులు వచ్చిన దగ్గర్నుంచీ ఉమ్మడి కుటుంబాలు కాలక్రమేణా తగ్గుతున్నాయి. ఆర్థికపరంగా భార్యాభర్తలిద్దరూ ఉద్యోగం చేయవలసిన పరిస్థితి. ఆ కుటుంబాల్లో పెరిగిన యువతలో అభిరుచులు కూడా కాలానుగుణంగా మారుతున్నాయి. విదేశీ సంస్కృతిపట్ల చాలావరకు మొగ్గుచూపుతున్నారు. దీంతో భారతీయ సంస్కృతి పట్ల విముఖత ఏర్పడి విపరీత పరిణామాలకు దారితీస్తోంది. ఫ్యాషన్ పట్ల మక్కువ చూపడం అభిరుచి కాదు. ఈ పంథాని మార్చుకుంటే యువత ఇకనైనా బాగుపడుతుంది.

-టి.ఎస్. కృష్ణప్రసాద్ (తార్నాక)

### ఫ్యాషన్‌పట్ల పెరుగుతున్న మోజు!



ఈనాటి యువత మారుతున్న పరిస్థితుల ప్రభావాన్నిబట్టి అభిరుచులు మార్చుకొంటోంది. కాలానుగుణంగా ఈ సమాజంలో వస్తున్న ఈ మార్పు 21వ శతాబ్దంలో పయనించేలా కాక ఆదియుగంలోకి వెళుతోంది. ఫ్యాషన్‌పట్ల యువత విపరీతమైన మోజు పెంచుకుంటున్నారు. భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు ఏనాడో తిలోదకాలిచ్చేసారు. ఇది తిరోగమనమా? పురోగమనమా?

-చింతలపూడి జయప్రకాష్ నారాయణ (కనిగిరి)



ముందు తరాల వారి మూఢనమ్మకాల్ని చీల్చి చెండాడి అభివృద్ధి పథం వైపు దూసుకుపోతున్న ఈనాటి యువతరం వారి అభిరుచుల్ని మలచుకోవడంలో

### అవగాహన లోపిస్తోంది

సరైన అవగాహన లోపిస్తోంది. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అభిరుచులు మారుతుంటాయి. కొన్ని అభిరుచులు మానసికోల్లాసాన్ని, సృజనాత్మకతను పెంపొందించగా, మరికొన్ని అభిరుచులు అభివృద్ధి సోపానానికి అడ్డంకులుగా నిలిచి అజ్ఞానాంధకారాల్లోకి నెట్టేస్తున్నాయి. ఊకదంపుడు కబుర్లు ఈనాటి యువత అభిరుచి. దీనివల్ల అమూల్యమైన కాలానికి గండి పడుతుంది.

- పెంటకోట లక్ష్మీనరసింహం (పెందుర్తి)

## చర్చనీయాంశం

### ఈ తరం అభిరుచులు మారుతున్నాయా?

మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా
ఎడిటర్ (ఆదివారం ఆంధ్రభూమి)
36, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్-3

# శరీరం

కథ

(11వ పేజి తరువాయి..)

కొంచెం సేపు పుస్తకాలు తిరగేసి అక్కడో వాక్యం, ఇక్కడో వాక్యం చదివాడు.

'ఛీఛీ ఇవేం పుస్తకాలు. స్త్రీ పురుష సంబంధాలు - గర్భధారణ - విడాకులు - పైగా బొమ్మలు కూడానూ. బూతు పుస్తకాలూ, సెక్స్ పుస్తకాల్లా ఉన్నాయి'

ఒక పత్రికలో గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సచిత్ర వ్యాసం ఉంది. అది చూశాడు గావును.

గుడ్డలిప్పుకున్న బ్లూ ఫిల్మ్ బొమ్మలున్న పుస్తకాల కంటె, సినీ ప్రపంచపు పుకార్ల కథలున్న పత్రికల కంటె - బూతు పుస్తకాలా ఇవీ - అనుకుంది.

విసుక్కుంటూ అక్కడ పడేసి లేచాడు.

ఆ రాత్రి స్పష్టంగా చెప్పేసింది వల్లి. ఎప్పుడు పడితే అప్పుడు పక్కలోకి రమ్మని గొడవ చెయ్యొద్దని.

'ఏమిటి నీ ఉద్దేశం? భార్య భర్తకి సుఖం ఇవ్వడం తప్పా?'

'తప్పని నేననలేదు. మీ వైఖరి కాస్త మార్చుకోవాలి. మరీ అంత అతి పనికిరాదు'

'ఏమిటి నా వైఖరి మార్చుకునేది. నేనేం నిన్ను కాని పన్లు చెయ్యమనలేదే - కొందరు ఇంట్లోనే మందు పార్టీలు పెట్టుకుంటారు. బ్లూ ఫిల్మ్‌లు వేసుకుంటారు - మరికొందరు...'

అసహ్యంతో తల తిరిగిపోయింది ఆ మాటలు వింటుంటే. జంతువులు కూడా అంతలా ప్రవర్తించవు - అయినా చాలా ఓర్పుగా మాట్లాడింది.

'అది కాదు. నన్ను కేవలం శరీర సుఖం ఇచ్చే మనిషిలాకాక, ఒక స్నేహితురాలిగా, బాధ్యతలుగల సహచరిగా చూడండి'

'ఇప్పుడు నీకేం తక్కువ? కావలసిన చీరలు, సినీమాలు...'

'అవి కాదు నేననేది' అంటూ ఓర్పుగా మనసులోని మాటల్ని చెప్పింది. ఎంత ఓర్పుగా చెప్పినా అంతకంతకీ రెచ్చిపోతున్నాడు గానీ తగ్గడంలేదు.

రాత్రి ఒంటగంటవుతుంది. వాదం తెగలేదు.

'ఛీఛీ - ఇలా అయితే నీకు విడాకులిచ్చేసి ఇంకోళ్ళని చేసుకుంటాను'

అంత మాటా అనేశాడు!

ఆ ఇంకోళ్ళని చేసుకున్నా, వాళ్ళనీ ఇలాగే బాధపెడతాడు. సరే, తరవాత సంగతి చూడొచ్చని తెగించి-

'సరే. ఇచ్చెయ్యండి. ప్రాణం సుఖంగా ఉంటుంది. ఎలాగో నన్ను నేను పోషించుకోలేక పోను' అంది.

కాస్త జంకాడు. వల్లి మొహంలో కోపం, తెగింపు కనపడ్డాయి. ప్రసన్నత, చిరునవ్వు లేదు. తగ్గాడు. కాస్సేపటికి మాట మార్చాడు.

'ఈ మాత్రానికే విడాకులు తీసుకోవాలా. ఏదో ఆవేశంలో అన్నానే అనుకో' అన్నాడు నవ్వు మొహం పెట్టి.

వల్లి ఇంకా కోపంగా చూస్తూ - 'రోజూ పక్కమీద నన్నిలాగే కాల్చుకు తినే పక్షంలో, మీరు కాదు, నేను విడాకుల కోసం ప్రయత్నిస్తాను. ఈ బాధ - అనుభవించేవాళ్ళకి గాని తెలీదు' అన్నది చాలా సీరియస్‌గా.

దెబ్బతిన్నట్టు చూశాడు. మెత్తబడినట్టు మొహం పెట్టాడు. అది తాత్కాలికం అని వల్లికి బాగా తెలుసు.

'పదేళ్ళు సుఖసంసారం అనుభవించాం కదా. ఇక చాలు జీవితానికి' అన్నది చాలా విసుగ్గా, చిరాగ్గా.

మళ్ళీ మాటామాటా పెరిగింది. మీదికి మీదికి వచ్చాడు. కొడతాడేమో ననుకుంది. కొట్టడు. కొడితే తను బిగిసిపోయి దగ్గరికి రానివ్వనని భయం. ఛీఛీ - ఇలాంటి తగువు ఏ భార్యాభర్త మధ్యనన్నా వస్తుందా? మనసంతా అసహ్యంగా తయారయింది వల్లికి.

ఆ అరుపులకి చంటిది లేచి ఏడవడం ప్రారంభించింది. లేచి ఎత్తుకోడు. తనే లేచి భుజం మీద వేసుకుని అటూ ఇటూ తిప్పి పడుకోబెట్టింది.

'రెండు పుస్తకాలు కొనుక్కుంటే ఎందుకూ అని రీజనింగ్ తీసిన మీరు ఎన్నడైనా నా వ్యక్తిత్వాన్ని గౌరవించారా? కనీసం గుర్తించారా? ఆఖరికి వంటలు కూడా అన్నీ మీకు నచ్చినట్టే వండాలి. మీకు నచ్చిన చీరలే కట్టుకోవాలి. నాకూ ఇష్టాయిష్టాలుంటాయని గుర్తించారా? ఎంతసేపూ మనిషి కనిపిస్తే చాలు సెక్స్ - సెక్స్ - ఇంకా కీలక సమస్యలు జీవితంలో రానేలేదు. పిల్లలు చిన్నవాళ్ళు. రేపు వస్తే మీరు నా మాట వింటారా? ఇదుగోండి స్పష్టంగా చెబుతున్నాను. మీ వైఖరిలో మార్పు రాకపోతే, నేను నిజంగానే విడాకులు తీసుకుంటాను. నాలుగు ట్యూషన్లు చెప్పుకుని, లేదా జాకెట్లు లంగాలు కుట్టుకుని నన్ను నేను పోషించుకుంటాను. నాకూ ఒక అక్షరం ముక్క వచ్చు. కుట్టుమిషను పనీ వచ్చు. నన్నొక అందమైన శరీరంలా కాకుండా వ్యక్తిత్వం వున్న మనిషిలా చూడండి. మంచి స్నేహితుల్లా ఉందాం. ఒకరినొకరం గౌరవించుకుందాం. మన్నించుకొందాం. నేను చెప్పదల్చుకున్నది చెప్పాను. ఏదయినా మీ చేతుల్లోనే ఉంది' గుక్కతిప్పుకోకుండా మనసులో ఉన్నదంతా చెప్పేసింది వల్లి.

మోహనరావు నిశ్చేష్టుడయిపోయాడు. తనకు అంతులేని సౌఖ్యాలందించిన అపూర్వ శృంగారరాశి, వల్లి, ఇలా మాట్లాడగలదని కలలో కూడా అనుకోలేదు. ఏం పట్టుకుంది? ఇలా మారిపోయిందేమిటి?

☆

## పెంపుడు మొసలి!

దొంగల్ని పట్టుకోవడానికి కొందరు కుక్కల్ని పెంచుతారు. కొందరు చిలుకల్ని, పిల్లుల్ని పెంచుతుంటారు. అయితే 'కార్లమన్' అనే చోర కళానిపుణుడు మాత్రం తన పనిమీద బయలుదేరినప్పుడల్లా ఓ పెంపుడు మొసలిని వెంటబెట్టుకుని వెళతాడు. ఓ చిన్నసంచీలో దాన్ని మూటకట్టి ఆ మొసలిని తన కారు వెనుక సీటులో ఉంచుతాడు.

ఎప్పుడన్నా కథ ఎదురుతిరిగి జనం వెంటబడి అయ్యగారిని పట్టుకోబోతే అప్పుడు 'కార్లమెన్' తన మొసలి ఆయుధాన్ని ప్రయోగిస్తాడు. సంచీని విప్పీ విప్పగానే కోరలు బయటికి సాచి చెంగున ముందుకు దూకుతుందీ మొసలి. దాంతో జనం వెనక్కు తగ్గుతుంటారు. ఈలోగా 'కార్లమెన్' పలాయనం చిత్తగిస్తాడు.

పనిమీద బయటకు వెళ్ళని సమయాల్లో కార్లమెన్ తన పెంపుడు మొసలిని ఇంటి ముందు, గేటు దగ్గర కట్టేస్తాడు. దాన్నిచూసి మామూలు జనాలేకాక అనుమానం మీద సోదా చేద్దామని అతని ఇంటికి వచ్చిన పోలీసులు కూడా ఆ ఇంటి దరిదాపులకు రావటానికి భయపడేవారు.

ఓసారి 'కార్లమెన్' కారును పోలీసులు ఆపారు. వెనుక సీటులో కదులుతున్న మూటను చూసి ఆశ్చర్యపోయి అనుమానంతో దాన్ని విప్పిచూసి బెంబేలెత్తిపోయారు. చివరకు 'కార్లమెన్'ను అరెస్టుచేసి కేసుపెట్టారు.

## చెవులతో చదువు!

మలేషియాలోని కౌలాలంపూర్‌లో కియ్ అనే 14 సంవత్సరాల బాలిక చెవులనే కళ్ళుగా ఉపయోగించి అనర్గళంగా చదవటం ప్రపంచ జిజ్ఞాసువులకి చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. కిమ్ తల్లి మలేషియా విమానయాన సంస్థలో ఎయిర్‌హోస్టెస్. తండ్రి ఓ స్టార్ హోటల్‌లో రిసెప్షనిస్టు. 'కిమ్' గురించిన విశేషాల్ని ఈ తల్లిదండ్రులు చాలారోజుల వరకూ దాచగలిగినా, ఆ తర్వాత బయటి ప్రపంచానికి తెలియజేయక తప్పలేదు.

-పి.వి. ఆర్